



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూన్ 20 2025 | సంపుటి :0 | సంచిక :245 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## ఇంగ్లీషులో మాట్లాడేవారు

### సిగ్గుపడే రోజులు వస్తాయి: అమిత్ షా



- ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవని అమిత్ షా పేర్కొన్నారు.

2లో

## క్షిపణులను చూశాం..

### బాంబుల శబ్దం ఇప్పటికీ ధ్వనిస్తోంది:

భయానక అనుభవాలు పంచుకున్న విద్యార్థి




- ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్ నుంచి తొలిసారిగా 110 మంది భారత్‌కు చేరుకున్నారు. వారు ఎదుర్కొన్న భయానక పరిస్థితులను మీడియాతో పంచుకున్నారు.

2లో

## బేసిన్ల మీద

### అవగాహన లేకుంటే ఎలా



- దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా
- బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా
- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.

2లో

## బనకచర్ల ప్రాజెక్టు

### అంశంలో అభ్యంతరాలను వివరించాం

**పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు**

**కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్**

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.



వివరాలు 2 లో..



## తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

### ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి

తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు.

2లో

## దత్తత గ్రామం వాసాలమర్రిని కేసీఆర్ ఆగం చేశారు: మంత్రి పొంగులేటి

- యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు.

2లో




## 'గోదావరి-బనకచర్ల అంశం'..

### త్వరలో ఇద్దరు సీఎంల భేటీ ఏర్పాటు చేస్తామన్నారు:

- గోదావరి-బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు అని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.



దిల్లీ: గోదావరి-బనకచర్ల చట్ట వ్యతిరేకమైన ప్రాజెక్టు అని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టుపై దిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు అభ్యంతరాలను తెలియజేసిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. "బనకచర్లపై ఆందోళనలను కేంద్ర మంత్రికి వివరించాం. ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రజలు, రైతుల్లో ఆందోళనలు ఉన్నాయి.

2లో

## ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా: ఎంపీ ఈటల



హైదరాబాద్: కాళేశ్వరం విషయంలో తనపై బురదచల్లడం సరికాదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పారు. "కాళేశ్వరం అంశంలో నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కమిషన్ విచారణ త్వరగా ముగుస్తుందన్న నమ్మకం లేదు. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి ప్రజలకు నీళ్లివ్వాలి. ఆ ప్రాజెక్టు కేసీఆర్ నిర్మించింది కాదు.. ప్రాణహిత-చేవెళ్ల రీడిజైన్ చేసి కాళేశ్వరం కట్టారు. అన్ని సమీక్షల తర్వాతే దానిపై కొలిక్కి వచ్చాం" అని ఈటల తెలిపారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ.. అనంతరం అన్నార్తులకు పేదలకు అన్నదానం



**– దాతల సహకారంతో 1519 రోజులుగా అన్నదాన కార్యక్రమం**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూన్ 19..**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1518 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా బీరెల్లి నిఖిత శ్రీకాంత్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా వీరి అక్క బావ గారైన ఐరెడ్డి శ్రీలత విజయసింహా రెడ్డి దంపతులు, అక్కనపల్లి పోచయ్య వర్ధంతి సందర్భంగా అక్కనపల్లి పర్శరాం మౌళిక దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, తోట రాజు, అక్కనపల్లి పర్శరాం, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## ఆబాది జమ్మికుంటలో భూ భారతి - సదస్సు కార్యక్రమం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 19..**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాద్ జమ్మికుంటలో నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకరెడ్డి మాట్లాడుతూ భూమిపరమైన సమస్యలు ఎలాంటి ఉన్నా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భూ భారతి కార్యక్రమం చేపట్టడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ కార్యక్రమంలో చాలా సంతోషకరమని ఇది ఒక రైతులకే కాకుండా గ్రామ రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరికి మేలు జరిగే కార్యక్రమం కాబట్టి ప్రతి ఒక్కరు స్పందించి మీ సమస్యలు వెంటనే తీర్చుకోవాలని మీ గ్రామంలో రెవెన్యూసిబ్బంది నిర్వహించిన సమయంలో మీ అవకాశాన్ని వినిగించుకోవాలని భూ భారతి కార్యక్రమాలు అయిపోయిన తరువాత ఆఫీసుల చుట్టూ తిరిగి మీరు ఇబ్బంది పడకుండా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు అనుకుంటా మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా మొత్తం 415 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సబ్ రిజిస్టర్ తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ గిర్దావర్లు, సత్యనారాయణ, ఎంపీ ఎసీ రమేష్ సర్వేయర్ మనోజ్ రావు రెవిన్యూ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై వెంటనే న్యాయం చేయాలి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్19..**




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట రైతు వేదిక క్లస్టర్ లో గురువారం జరిగిన భూభారతి రెవిన్యూ సదస్సులో సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ పరిశీలించారు. జమ్మికుంట మాచనపల్లి కేశవపూర్ ఆబాద్ జమ్మికుంట గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేయాలని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి ని కోరారు. సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ వినతికి తక్షణమే స్పందించిన జమ్మికుంట తాసిల్దార్ నల్ల వెంకటరెడ్డి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కోదాడ సంపత్ రావు మూదం శివ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు

## అంశంలో అభ్యంతరాలను వివరించాం

మొదటిపేజీ తరువాయి

దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

మొదటిపేజీ తరువాయి

అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు.÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## 21న ఎల్బీ స్టేడియంలో వేడుకగా యోగా దినోత్సవం: కిషన్‌రెడ్డి



జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. యోగా దినోత్సవ ఏర్పాట్లను ఎల్బీ స్టేడియంలో గురువారం ఆయన పరిశీలించారు. జూన్ 20న ఎల్బీ స్టేడియంలో.. 24 గంటల ముందు కౌంట్ డౌన్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ వేడుకల్లో ప్రముఖ యోగా సంస్థలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు భాగస్వామ్యమవుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు. యోగాకు సంబంధించిన ఆర్గనైజేషన్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖ నటి ఖుష్బూ, మీనాక్షి చౌదరి, సాయి దుర్గా తేజ్ పాల్గొంటారని వివరించారు.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు

### సిగ్గుపడే రోజులు వస్తాయి: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు.

“ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలి” అని అమిత్ షా పిలుపునిచ్చారు.

అవును నిజమే.. జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా సొమ్ము : ప్యానెల్ నివేదిక

మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## క్షిపణులను చూశాం..

### బాంబుల శబ్దం ఇప్పటికీ ధ్వనిస్తోంది:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: “క్షిపణులు దూసుకొస్తున్నాయి. బాంబుల మోత భయపడుతోంది. అదో భయంకరమైన కాళరాత్రి. ఏం జరుగుతుందో తెలియక, ఏం చేయాలో పాలుపోక బొమ్మల్లా నిల్చుండి పోయాం” అని ఇరాన్‌లోని భారతీయ విద్యార్థులు వారు ఎదుర్కొన్న భయానక పరిస్థితిని వివరించారు. ఇరాన్‌లో (%×తీుఅ%) చిక్కుకు పోయిన భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం ‘ఆపరేషన్ సింధు’ (%ాజూవతీఫ్‌అశీఅ ాఱఅఅష్ట్రబ%)ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలిసారిగా ఉర్మియా యూనివర్సిటీకి చెందిన 90 మంది మెడికల్ విద్యార్థులతో సహా 110 మంది దిల్లీ చేరుకున్నారు. తొలుత టెహ్రాన్ నుంచి పొరుగుదేశం అర్మేనియాకు వెళ్లి.. అక్కడి నుంచి స్వదేశానికి పయనమయ్యారు.

దిల్లీలో దిగిన మీర్ ఖలీఫ్ అనే ఎంబీబీఎస్ విద్యార్థి మీడియాతో మాట్లాడుతూ.. “క్షిపణులు, బాంబులను ప్రత్యక్షంగా చూశాం. బాంబు దాడుల తీవ్రతకు భవనాలు కంపించిపోయాయి. అక్కడ భయానక వాతావరణం ఉంది. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మా పక్క భవనంలో నివసిస్తున్న ఓ వ్యక్తి చనిపోయాడు. ఇంకా చాలా మంది భారతీయ విద్యార్థులు అక్కడ చిక్కుకున్నారు. వారంతా తొందర్లోనే స్వదేశానికి రావాలి. ఇరాన్‌లో ఉన్నవారిని రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇండియన్ ఎంబసీ మమ్మల్ని సంప్రదించిన తర్వాతే ఇంటికి చేరగలమన్న నమ్మకం ఏర్పడింది. మీడియాలో కనిపిస్తున్న దృశ్యాలు యదార్థం. అక్కడ భీతావహ పరిస్థితులు ఉన్నాయి.” అని పేర్కొన్నారు.

**మిగతావారినీ రప్పిస్తాం: కీర్తి వర్ధన్ సింగ్**

ఇరాన్ నుంచి భారత్‌కు చేరుకున్న వైద్య విద్యార్థులకు కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. దిల్లీ ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. వారితో నేరుగా మాట్లాడారు. అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిగతా వారిని కూడా స్వదేశానికి రప్పించేందుకు కేంద్రం తీవ్ర కసరత్తు చేస్తోందని చెప్పారు. తుర్క్మెమిస్థాన్ మీదుగా మరికొందర్ని రప్పించేందుకు ఇప్పటికే విమానాలు సిద్ధం చేసి ఉంచినట్లు చెప్పారు. అవసరమైన అనుమతులు రాగానే కార్యాచరణ అమలు చేస్తామన్నారు.

## తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

మొదటిపేజీ తరువాయి

తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడించారు.

## ‘గోదావరి–బనకచర్ల అంశం’..

మొదటిపేజీ తరువాయి

వీటిని పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి చెప్పారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా చూడమని కోరాం.ఇచ్చంపల్లి–నాగార్జునసాగర్ లింక్‌తో పెన్నా బేసిన్‌కు నీరు తీసుకెళ్లొచ్చు. ఇచ్చంపల్లి–సాగర్ అనుసంధాన అంశంపై చర్చకు సిద్ధమని చెప్పాం. త్వరలో ఇరు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి పాటిల్ హామీ ఇచ్చారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా అనుమతులు లభించలేదు. ఏపీ ప్రాజెక్టులకే త్వరగా అనుమతులిస్తున్నారని చెప్పాం. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులివ్వాలని కోరాం. రాష్ట్ర ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశాం. పాలమూరు–రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మడిహట్టికి కేటాయింపులు కోరాం” అని ఉత్తమ్ తెలిపారు.

## దత్తత గ్రామం వాసాలమర్రిని కేసీఆర్ ఆగం చేశారు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

తుర్కపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. కేసీఆర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నారని.. అభివృద్ధి చేస్తానని చెప్పి ఆగం చేశారని విమర్శించారు.“ఇక్కడి ప్రజలకు నాడు ఇచ్చిన హామీలేవీ కేసీఆర్ నెరవేర్చలేదు. రాష్ట్రానికే వాసాలమర్రిని రోల్ మోడల్ చేస్తానన్నారు. కానీ ఈ చిన్న గ్రామాన్ని ఎలాంటి పరిస్థితికి తీసుకొచ్చారో ప్రత్యక్షంగా చూశాం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామంటూ బొమ్మలు చూపించి ఓట్లేయించుకున్నారు. ఏ గ్రామంలోనూ ఇళ్లు కట్టలేదు. భారాస ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం” అని పొంగులేటి అన్నారు.

# భూ భారతిలో లైసెన్స్డ్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

**- శ్రద్ధగా శిక్షణ పొంది రైతులకు న్యాయం చేయండి...**
**- లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ తరగతులను తనిఖీ చేసిన కలెక్టర్...**







సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల కోసం ఎంపికైన అభ్యర్థులకు అందిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అనుభవజ్ఞులైన వారిచే అందిస్తున్న సర్వే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు హితవు పలికారు.మానవ జీవితంలో ప్రతి ఒక్కరికీ భూములకు సంబంధించిన అంశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎలాంటి గట్టు తగాదాలు లేకుండా ఉండేందుకు గాను, హద్దులను పక్కాగా నిర్ధారిస్తూ సర్వే మ్యాప్ లను పాస్ బుక్కులలో పొందుపర్చాలని నిర్ణయించిందని అన్నారు.ప్రభుత్వ సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించి శిక్షణ ఇప్పిస్తోందని తెలిపారు. భూముల క్రయవిక్రయాలు,సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు.లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే,వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జత చేయడం జరుగుతుందని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని,శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు,భూమి హద్దులు,రెవెన్యూ చట్టాలు,హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే,మ్యాప్ రీడింగ్ వంటి వాటిలో అందిస్తున్న శిక్షణను చక్కగా నేర్చుకుంటే మంచి ఆదాయ వనరుతో పాటు చక్కటి గుర్తింపు పొందవచ్చని సూచించారు.భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే,అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని,తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు.ఎలాంటి సందేహాలు ఉన్నా,ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు.50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు.ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లోను కాకుండా బాధ్యతలు నిర్వర్తించాలని,క్షేత్రస్థాయిలో పరిశీలన ఎంతో ముఖ్యమని అన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని,ఈ పరీక్షలో నిర్ణీత మార్కులతో ఉత్తీర్ణులు అయిన వారికి లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్,సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించాలి

**- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి...**

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాల్కొండ మండల కేంద్రంలో 41 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, లబ్ధిదారులు అందరు ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి ఉచితంగా ఇసుక



అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్డీఓ దృష్టికి తేవాలని సూచించారు. ఏకధాటి వర్షాలు కురిస్తే వాగులు, నదులలో వరద జలాలు చేరుకొని ఇసుక లభించే పరిస్థితి ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని సరిపడా ఇసుక నిల్వలను ఇందిరమ్మ లబ్ధిదారులు సమకూర్చుకునేలా చూడాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్





వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,ఎంపీడీఓ విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# నీటి సరఫరాలో అంతరాయం...

**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 19..**

నేడు పాత బోధన్ పట్టణంలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తుల కారణంగా శుక్రవారం నీటి సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ కోరారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు




**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 19**

బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులైన శైలజ భాస్కర్ ఇంటి నిర్మాణానికి గురువారం కాంగ్రెస్ నాయకులు బోడా భాస్కర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇండ్లు నిర్మించుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మన్సూర్, బోడ భాస్కర్, వార్డు ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర భద్రతకు ప్రజా సహకారం అవసరం...







**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు...**
**- సీఐ వెంకటనారాయణ..**

**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 19..**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ హెచ్చరించారు. బోధన్ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల పహరా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని సాయిబాబా కమాన్ నుండి గంజ్ వరకు పట్టణ పోలీసులు మీకు మేమున్నామని ప్రజలకు భరోసా ఇస్తూ ర్యాలీ చేపట్టారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారి గురించి సమాచారం ఇవ్వాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. పౌర భద్రతకు ప్రజా సహకారం అవసరమని పిలుపునిచ్చారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ మండలం బెల్లాల్ తండాలోని సేవాలాల్ మహారాజ్ మందిరంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బోధన్ మండల,పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కాట్రోత్ మున్ని నాయక్, తాండల నాయక్ కార్భారిలా ఆధ్వర్యంలో గురువారం ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీ లను ఎన్నుకున్నారు. బోధన్ పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా దేగవత్ దూప్ సింగ్ నాయక్, జాదవ్ ప్రవీణ్ నాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నునవత్ విశ్వనాథ్ నాయక్, విస్లావత్ శ్రీను నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా కమిటీ సభ్యులను, కార్యవర్గ సభ్యులను, ఉపాధ్యక్షులను, కోశాధికారికారులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తారాచంద్ నాయక్, గణేష్ నాయక్, సంజీవ్ నాయక్, రవిదాస్ నాయక్, విట్టల నాయక్, కిషోర్ నాయక్, సాయి కృష్ణ, వెంకటేష్ నాయక్, సంతోష్ నాయక్, రమేష్ నాయక్, పవన్ నాయక్, బంతి నాయక్, నరేష్ నాయక్, మూడ్ శివరాం నాయక్, రాములు నాయక, కేలోత్ రమేష్





నాయక్, రామ్ కిషన్ నాయక్, గోపాల్ నాయక్, బాబు నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్ కాసుల ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 19**

బాన్సువాడ పట్టణంలోని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ నివాసంలో గురువారం ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన



వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు, రాష్ట్రంలో ప్రభుత్వం రాగానే ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో కులగణన చేపట్టడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ దిశా నిర్దేశం మేరకు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్త, మాజీ ఎంపీపీ విజయ ప్రకాష్, నాయకులు కృష్ణారెడ్డి, అసద్, మోహన్ నాయక్, పోతిరెడ్డి, మన్సూర్, నార్ల రవీందర్ గుప్తా, సాహెబ్, అందే రమేష్, రాజేశ్వర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య
- విజయవంతంగా జనగామ జిల్లా మహాసభ






**కరపత్రం ప్రతినిధి జనగామ:జూన్ 19**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు.
రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.
అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు.టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా కార్యవర్గం ఎన్నిక..తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలా నరేష్ బాబు (మెట్రో), ప్రధాన కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి (స్పాట్ వాయిస్), కోశాధికారిగా కూచన సుప్రీమ్ (టి ఛానల్ ), జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ (మన సాక్షి గొంతుక), గంగరబోయిన జానకి రాములు(దిశ), నాసగోని శ్రీనివాస్(ప్రజాదర్బార్), కార్యవర్గ సభ్యులుగా జాజాల బాలయ్య (తెలుగు ప్రభ), భాగిర్తి నరేష్ (ప్రజాదర్బార్ )వేముల నరసింగం (జ్యోతి), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వల్లాల జగన్ (స్కైలైన్). ఎనమల్ల సత్యనారాయణ(జనం సాక్షి), నారబోయిన గోపాల్ (జనం సాక్షి), ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గూడూరు లెనిన్ (ప్రజాజ్యోతి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 11 వ యోగా దినోత్సవం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 19..**
ఆయుష్ కమిషనర్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీలాదేవి ఆదేశాల మేరకు 11 వ యోగా దినోత్సవాన్ని జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు యోగాసానాల గురించి యోగాన కల్పించారు. యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల లోని విద్యార్థులకు ఆయుష్ వైద్య వైద్య పరీక్షలను చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాబోయే వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు, కిటకజనిత, వ్యాధులపై అవగాహన కల్పించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ టి రవీందర్ రావు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ డి సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నదియాఫార్నాజ్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, యోగ ఇన్స్ట్రక్టర్స్ దేవునూరి శ్రీనివాస్, సత్యసాయిలత, రమ, ఏఎన్ఎం సరళ, రమ,లతో పాటు ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ల పై సామాజిక కార్యకర్త ఫిర్యాదు

- అక్రమ వెంచర్ల నిర్మాణాలను తొలగింపు చర్యలు చేపట్టిన అధికారులు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 19..**




అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఫిర్యాదు చేయగా అధికారులు రంగంలోకి దిగి అక్రమ వెంచర్ల నిర్మాణాల చర్యలను చేపట్టారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా హుజరాబాద్ మండల పరిధిలోని ఇంద్రనగర్ గ్రామ శివారులోని 1601/సి/1/3,

1601/సి/2,1601/డి,1601/1/1/2 సర్వే నెంబర్లలో గల సుమారు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూముల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా వెంచర్లను ఏర్పాటు చేస్తున్న అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త చిలివేరి శ్రీకాంత్ జిల్లా పంచాయతీరాజ్ అధికారికి, హుజరాబాద్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. సామాజిక కార్యకర్త ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ అధికారికి ఆదేశాలను జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి అక్రమ వెంచర్లలో చేపట్టిన నిర్మాణాలను జెసిపి తో తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మాట్లాడుతూ.... అక్రమ వ్యాపారులు వ్యవసాయ భూమిలో వెంచర్లను ఏర్పాటు చేసి, అధిక ధరలకు భూమిని విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు . జిల్లా వ్యాప్తంగా వెంచర్ల పై విచారణ నిర్వహించి ,అక్రమ వెంచర్ల పై అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవికి డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ నామినేషన్

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్ష పదవి కోసం జూన్ 20, శుక్రవారం ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లో ఉత్సాహంగా నామినేషన్ దాఖలు చేయనున్న డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్! తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులందరికీ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ వినమ్ర విజ్ఞప్తి! ప్రియమైన మున్నూరు కాపు సోదర, సోదరీమణులారా, మన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఈ నెల జూన్ 20, శుక్రవారం ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లో నేను నామినేషన్ దాఖలు చేయబోతున్నాను. ఈ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్రంలోని మన మున్నూరు కాపు కుల బాంధవులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు మరియు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా విచ్చేసి నన్ను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నా లక్ష్యం: కులం కోసం నిస్వార్థ సేవ!నేను కేవలం ఆశించేవాడిని కాదు, శాసించేవాడిని. ఇది నా వ్యక్తిత్వం. మన కులం కోసం ఒక సేవకునిగా నిరంతరం శ్రమిస్తానని మీకు మాట ఇస్తున్నాను. ఎటువంటి రాజకీయ పార్టీలకు అతీతంగా, పూర్తి సంకల్పంతో, అహర్నిశలు మన కులం అభ్యున్నతి



కోసం పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

**నా హామీలు - మన భవిష్యత్తు కోసం:**
- ప్రతి జిల్లాలో కమిటీ హాల్ మరియు ఫంక్షన్ హాల్ నిర్మాణం: సామాజిక కార్యక్రమాలకు, సమావేశాలకు సొంత వేదికలు.
- నిరుపేదలకు ఉచిత విద్య మరియు వైద్యం: మన పిల్లలకు నాణ్యమైన విద్య, అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు.
- వృద్ధులకు ఆశ్రమం: నిస్సహాయ వృద్ధులకు ఆదరణ, ఆశ్రయం కల్పించడం.

ఈ మహత్తర లక్ష్యాలతోనే నేను ఈ ఎన్నికలలో ముందుకు వస్తున్నాను. నాకు అవకాశం ఇచ్చి, నన్ను గెలిపిస్తే, ఈ మూడు సంవత్సరాల కాలంలో పైన పేర్కొన్న హామీలను తూచా తప్పకుండా పాటిస్తానని మీకు హామీ ఇస్తున్నాను.
మీ సహకారం కోరుతూ..
నాకు సహకరిస్తున్న జిల్లా అధ్యక్షులకు, మున్నూరు కాపు నియోజకవర్గ కోఆర్డినేటర్లకు, మండల అధ్యక్షులకు, ఫోన్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా నాకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.
జూన్ 29న మీ ఓటుతో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మన మున్నూరు కాపు సమాజ సేవకు నన్ను నియోగించాలని ఆశిస్తున్నాను.
జై కొమురవెల్లి మల్లన్న!
జై మున్నూరు కాపు!
సదా మీ సేవలో,
డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్
శ్రీ మల్లికార్జున స్వామి అఖిలభారత మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్, కొమురవెల్లి.
సంప్రదించవలసిన నెంబర్: 95812 33330

# పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

- పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా
- విదేవీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం
- లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా
- మీడియాతో కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ

**కరపత్రం ప్రతినిధి తిరువనంతపురం,జూన్19 :**
కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను.' అని ఎంపీ థరూర్ తిరువనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్న సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ తదితర పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్టాండ్‌ను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్థాన్ చేస్తున్న పన్నాగాల్ని, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ ఏకపక్షంగా మద్దతునిస్తూ అనేక ఎ÷-లాట్ ఫాంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయా అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నందున ఇప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అక్కడ నా స్నేహితుడు గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగిందని.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.